


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

మంగళవారం 19 నవంబరు 2024

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం
# ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిసిసి





మిగతా 8లో

# జిల్లాలోని దళిత మహిళలకు రక్షణ లేదా?



మిగతా 5లో

# ఎట్టి పరిస్థితుల్లో మా భూములను
## వదులుకునే ప్రసక్తే లేదు



- ముఖ్యమంత్రి తమ్ముళ్లు దౌర్జన్యం చేసి మా భూములు లక్కుంటున్నారు -జైలులో బాధిత రైతులు లగిచెర్ల ఘటనలో జైలులో వున్న బాధితులను పరామర్శించిన బీజేపీ ఎంపీ లు ఈటెల రాజేందర్ మరియు డికె అరుణ

మిగతా 5లో

# ప్రతి కుటుంబ సమగ్ర సమాచారాన్ని సేకరించాలి



జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల వివరాలు సమగ్ర సర్వేలో నమోదు చేసిన మున్సిపల్ కమిషనర్, ఎన్యుమరేటర్లు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 5లో

## బోనస్ తో పాటు ధాన్యం చెల్లింపులు షురూ



మిగతా 5లో

## ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు వినియోగించాలి

చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు )




మిగతా 8లో

# ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజలకు హక్కులు సిద్ధించాయి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : ఎర్రజెండా పోరాట ఫలితంగానే ప్రజలకు హక్కులు సిద్ధించాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సోమవారం పోతిరెడ్డి రాజు చొప్పరి ప్రసాద్ ల అధ్యక్షతన సిపిఎం పార్టీ దూల్మిట్ట మండల రెండవ మహాసభలు నిర్వహించారు. ఈ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా పుట్టిన నాటి నుండి నేటి వరకు పోరాటాలు నిర్వహించిన ఫలితంగానే ప్రజలకు అనేక హక్కులు వచ్చాయని వాటి ఫలితంగానే నేడు స్వేచ్ఛ వాయువులు ప్రజలు అనుభవిస్తున్నారన్నారు. నాడు బ్రిటిష్ పాలనలో ప్రజల హక్కుల కోసం చట్టాల కోసం పోరాడింది దేశ స్వాతంత్ర కోసం పోరాడి ఎందరో ఎర్రజెండా నాయకులు ప్రాణ త్యాగం చేశారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వాములు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి 4500 మంది ఎర్రజెండా బిడ్డలు నేలకొరిగారని 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచారని అన్నారు. పేదల పక్షాన నిలబడేది కేవలం ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, బండ కింది అరుణ్ కుమార్, మండల నాయకులు సత్యనారాయణ ప్రభాకర్ మొగిలి కనకయ్య రాజు మహేష్ రాజేందర్ కనకయ్య బాలయ్య యాదగిరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరిని కలిసిన ఆర్య వైశ్య సంఘం నాయకులు



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆదివారం జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. చేర్యాల పట్టణంలో ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తడక లింగం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో చేర్యాల మండల రూరల్ సంఘం అధ్యక్షుడిగా మండలం లోని కడవేరుగు గ్రామానికి చెందిన తాళ్లపల్లి రమేష్ ఎన్నిక కాగా ఈ సందర్భంగా వారు కొమ్మూరిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

## - కార్మికుల శ్రమను దోచుకుంటున్న కింగ్స్ యాజమాన్యం - పట్టించుకోని అధికారులు ఇబ్బందుల్లో కార్మికులు

## - కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి



కంది మేజర్ న్యూస్: కింగ్స్ ఫ్యామిలీ దాబాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కింగ్స్ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డిప్యూటీ కమిషనర్ హాఫ్ లేబర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ కింగ్స్ రెస్టారెంట్ దాబాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, ఈ ఎస్ ఐ.పి ఎఫ్ సౌకర్యం కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కింగ్స్ యాజమాన్యం పైన చర్య తీసుకోవాలని అన్నారు సంగారెడ్డి పట్టణం, మండలం పరిధిలో కింగ్స్ రెస్టారెంట్ దాబాలో పనిచేస్తున్న దాదాపు 350 మంది కార్మికులు పనిచేస్తున్నారు. కార్మికులకు కనీస వేతనాలు లేక ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేక అనేక మంది కార్మికులు ఇబ్బందులు పడుతున్న కింగ్స్ యాజమాన్యం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు కార్మికులకు వేతనాలు అడుగుతే కార్మికులపై బెదిరింపులకు దిగుతున్న కింగ్స్ యాజమాన్యం దాబాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదు. కార్మికులకు వేతనాలు పెంచమని అడుగుతే కార్మికులపై బెదిరింపులకు దిగుతున్నారు. కనీస వేతనాలు లేక ఇబ్బంది పడుతున్న కార్మికులను ఆదుకోవాల్సిన యాజమాన్యం బెదిరింపులకు దిగాల్సిన అవసరం ఏముంది, కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం లేక అనేక మంది కార్మికులు ఇబ్బంది పడుతున్నారు.. ఒక్కొక్క రూమ్ లో 20 నుంచి 30 మందిని రూముల్లో పెట్టి బంధిస్తున్నారు కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కింగ్స్ రెస్టారెంట్ దాబా యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేకపోతే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీనివాస్ గౌడ్ విట్టల్ రాజు కిరణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలో రెండు బైకులు ఢీకొనగా ఒకరికి తీవ్ర గాయాలయిన ఘటన పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం దేవులపల్లి గ్రామానికి చెందిన సారా రామా గౌడ్, మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన గాండ్ల కిష్టయ్యలు టీవీ ఎస్ చాంప్ పై మండల కేంద్రం కొల్చారం లోని గార్డెన్ లో జరుగుతున్న వివాహానికి వెళ్తున్న క్రమంలో హైదరాబాదు నుండి గాజు ల రామారం కు చెందిన శ్యామ్ అనే యువకుడు తన బుల్లెట్ పై అతివేగంతో మెదక్ వైపు టీవిఎ స్ ఛాంప్ ను బలంగా డికోట్టింది. దింతో టీవీఎస్ చాపపై ఉన్న రామగౌడు కుడికాలు విరిగింది వెంటనే 108 లో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు స్థానిక ఎస్సై మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# యదేచ్ఛగా పరిశ్రమల గణ వ్యర్థాల కాల్చివేత



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామిక వాడలోని ఎన్రిచ్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్ల ద్వారా తరలించి పెద్ద ఎత్తున రసాయన ఘన వ్యర్థాలను కాల్చివేశారు.దీంతో పెద్ద ఎత్తున నల్లని దట్టమైన పొగలు వాతావరణం లో చేరి స్థానికులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. పట్టపగలే ఘన వ్యర్థాలను తగలబెట్టడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాయు కాలుష్యం ద్వారా అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వాపోతు.. సంఘటనకు బాధ్యులైన వ్యక్తులపై మున్సిపల్ అధికారులు తగ్గిన విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024-25

సంగారెడ్డి మేజర్ న్యూస్...పాఠశాల విద్యాశాఖ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 21 ,22 %ు% 23 వ తేదీలలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి స్థానిక సెయింట్ ఆంటోని ఉన్నత పాఠశాల శాంతినగర్ లో 11 కమిటీల కన్వీనర్లు కో కన్వీనర్లతో రెండవ అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెయింట్ ఆంథోని శాంతినగర్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించడం జరిగినది ఈ సంవత్సరం జరగబోయే వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించి 11 కమిటీలను నియమించడం జరిగినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ 11 కమిటీలకు సంబంధించి ముందస్తుగా ఎలా సన్నద్ధం అయ్యారో ఒక్కో కమిటీ వారితో మాట్లాడడం జరిగినది 21వ తేదీ రోజు వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించిన రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఉదయం 7:30 నుండి ప్రారంభం అవుతుందని విద్యార్థులందరూ కూడా తమకు సంబంధించిన సబ్ టీమ్స్ వారిగా కేటాయించబడిన కౌంటర్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా కరెంటు కు సంబంధించిన ఎగ్జిబిట్స్ ఉన్నవారు ఎక్స్టెన్షన్ బాక్స్ తమతో పాటు తెచ్చుకోవాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యస్ .వెంకటేశ్వర్లు తో పాటు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి , మరియు మాజీ సైన్స్ అధికారి విజయ్ కుమార్ , నోడల్ అధికారి లింభాజీ ,సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్, కోహిర్ మండల విద్యాధికారి మరియు ప్రింట్ అండ్ మీడియా కన్వీనర్ జాకీర్ హుస్సేన్ పాల్గొనడం జరిగింది.




# దివ్యాంగుల ఫించన్ ఆరు వేలకు పెంచండి



సిద్దిపేట:మేజర్ న్యూస్:గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి ఇండియా రాష్ట్ర అధ్యక్షులు మల్లిఖార్జున్ డిమాండ్ చేశారు.సోమవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్ ఆరు వేలకు పెంచాలని,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దివ్యాంగుల పెన్షన్ నాలుగు వేల రూపాయల నుండి ఆరు వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం కావస్తున్నా కూడా దివ్యాంగుల పించన్ పెంపుపై మాట్లాడక పోవడం భాదకరమన్నారు. ప్రతి నెలలో సరైన సమయానికి ఫించన్ అందక,ఫించన్ పెరగక దివ్యంగులు కష్టాల పాలవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.ఈ డిసెంబర్ 3న జరగబోయే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ రాష్ట్ర స్థాయి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని దివ్యాంగులకు ఆరు వేల పెన్షన్ పెంపుపై ప్రకటన చేయాలనీ డిమాండ్ చేశారు.అనంతరం ఎన్ పి ఆర్ డి ఇండియా నూతన జిల్లా అధ్యక్షులుగా జెరిపోతుల నరసింహ,రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిద్దిపేట జిల్లా ఇంచార్జిగా పర్స ఆంజనేయులును ఎన్నుకున్నారు. ఈ సదస్సులో నాగమల్ల శ్రీనివాస్, గూడూరి దుర్గయ్య,కాత్యం బాలకృష్ణ,మేకల ఆండాలు, యాదగిరి,సైన్యం యాదగరి,అనిల్, బాను,రెడ్డబోయిన బాలరాజు, మంకిని లింగం,సాగర్,ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో అధికార కాంగ్రెస్ నిర్లక్ష్యం వీడాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల ప్రాంత నాలుగు మండలాలు చేర్యాల , కొమురవెల్లి మద్దూరు దూల్మిట, చేర్యాల టౌన్ 12 వార్డులు, 53 గ్రామాలు, సుమారు రెండు లక్షల జనాభా గల చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా వెంటనే ప్రకటించాలని అధికార కాంగ్రెస్ పార్టీ చేర్యాల రెవెన్యూ డివిజన్ పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనా డాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి అంగడి బజారు అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ వద్ద నిరసన చేపట్టడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా చేర్యాల ప్రజలు, సిపిఎం పార్టీ చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని అనేక ఉద్యమాలు చేపట్టి పోరాడుతున్నప్పటికీ గత ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ అంశం నిర్లక్ష్యం వహించిందని, ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ ఎన్నికల ప్రచార సభలో మేం అధికారంలోకి వచ్చినంక వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీ గా చేర్యాల రెవెన్యూ డివిజన్ పోరాటంలో సంఘీభావం తెలియజేయడం జరిగిందని, నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చి సంవత్సరం కావస్తున్నప్పటికీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గాని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గాని, జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గా వ్యవహరిస్తున్న కొమ్మూరి ప్రతాపరెడ్డి గాని వీరంతా అధికారంలో ఉండి చేర్యాల రెవెన్యూ డివిజన్ ప్రకటించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ అంశాన్ని మభ్య పెట్టడం కోసం కొమ్మూరి ప్రతాపరెడ్డి చేర్యాల ప్రాంతంలో శిఖండిగా వ్యవహరిస్తూ ఇతని ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో జేఏసీ ఏర్పాటు చేసి రెవెన్యూ డివిజన్ కోసం పోరాటాలు చేద్దాం మిగతా పార్టీలు కలిసి రావాలని సిగ్గుమాలిన ప్రకటనలు చేయిస్తు కపట నాటకాలు ఆడుతున్నారని దీన్ని చేర్యాల ప్రాంత ప్రజలు, సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే అధికార పార్టీ చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని లేనిపక్షంలో రెవెన్యూ డివిజన్ అంశాన్ని పక్కదోవ పట్టించే స్థానిక కాంగ్రెస్ నాయకులను ప్రజలే అడ్డుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించడం జరిగింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ఏర్పాటు చేసుకున్న జేఏసీ ని మూసి వేసుకొని ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి రెవెన్యూ డివిజన్ ప్రాధాన్యతను, ప్రజల ఆకాంక్షను వివరించి రెవెన్యూ డివిజన్ ప్రకటించేలా చేయాలని లేని పక్షంలో చేర్యాల ప్రాంత ప్రజలను, ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసి జేఏసీ ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని రెవెన్యూ డివిజన్ సాధించుకునేంతవరకు అలుపెరుగకుండా సిపిఎం పోరాడుతుందని సిపిఎం నిర్వహించే రెవెన్యూ డివిజన్ పోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఈ పోరాటాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, కొమరవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య, రేపాక కుమార్, మోకు ఇంద్రం, తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, బాలస్వామి, చక్రపాణి, తాడూరి భరత్, తాడూరి ప్రశాంత్, టౌన్ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి,ఆముదాల నర్సిరెడ్డి, ముస్త్యాల ప్రభాకర్, బోయినీ మల్లేశం, ఇప్పకాయల శోభ, ఎర్ర బోసు అశోక్, హస్గర్, రంజిత్ రెడ్డి, నూర్ బి, ఎండి ఎజాస్, గుంద్ర రవీందర్ గర్నపల్లి చంద్రం, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెజాంగ్ల శౌర్య దివాస్ సందర్భంగా యాదవ్ జవాన్లకు ఘన నివాళి



పటాన్ చెరు మేజర్ న్యూస్...భారత దేశ ప్రజలు 1962 నవంబర్ 18 న దీపావళి పండగను ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటున్న వేళ చైనీయులు మనదేశంలోకి చొరబడడానికి చేసిన పన్నాగాలను తమ ప్రాణాలను అర్పించి తిప్పిగొట్టిన 114 మంది యాదవ జవాన్లకు దేశవ్యాప్తంగా ఘన నివాళి అర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ పేర్కొన్నారు. నవంబర్ 18 న దేశం కోసం ప్రాణాలర్పించిన యాదవ్ జవాన్లను స్మరించుకుంటూ రేజంగ్లా శౌర్య దివాస్ ను సంగారెడ్డి జిల్లా పటన్ చేరులో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రాజబోయిన సంతోష్ యాదవ్ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించి నివాళి అర్పించారు ముఖ్య అతిథిగా ఆ రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్ హాజరైయ్యారు.గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, రాజబోయిన సంతోష్ యాదవ్ తో పాటు యువజన నాయకులు నాగపురి మహేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, సురేష్ యాదవ్, సాయి యాదవ్, అయ్యప్ప యాదవ్, లోకేష్ యాదవ్, దినేష్ యాదవ్ తదితరులు యాదవ అమర వీర జవాన్లకు, అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ దేశ యుద్ధ ఇతిహాసాల్లో ప్రముఖంగా ఉండదగ్గ రేజింగ్లా యుద్ధం గురించి చరిత్రలో ఒక్క పుట కూడా లేకపోవడం బాధాకరమన్నారు. సుమారు 16 వేల అడుగుల ఎత్తులో -25 డిగ్రీల శీతల ఉష్ణోగ్రతలో చాశుల్ అనే ప్రాంతంలో సుమారు 5 వేల మంది చైనా సైనికులు దేశంలోకి చొరబడడానికి ప్రయత్నించగా వారిని నిలువరించేందుకు మన దేశంలో సరైన ఆయుధ సంపత్తి లేకున్నా ప్రతి సైనికుడు 100 మంది చైనీయుల సైన్యాన్ని మట్టుబెట్టాలన్న దృఢసంకల్పంతో "లాస్ట్ మ్యాన్ లాస్ట్ బులెట్" అనే నినాదంతో పోరాడారని చెప్పారు. చివరికి తమ వద్ద ఉన్న ఆయుధ తూటాలు అయి-ుపోయిన వెనుకంజ వేయకుండా ఎదురెల్లి పిడిగుద్దులు , ముష్టి ఘాతాలతో చైనీయులను నిలువరించి మన దేశ సరిహద్దులను, దేశ ప్రజలను కాపాడిన 114 మంది యాదవ అమర జవాన్ల చరిత్ర ఇప్పటివరకు చాలా మందికి తెలియకపోవడం, ఏ పాఠ్య పుస్తకం లోనూ చేర్చకపోవడం బాధాకరమన్నారు. దేశాన్ని కాపాడిన యాదవ జవాన్లకు ఒక పరం వీర్ చక్ర, ఒక మహావీర్ చక్ర, 6 వీర్ చక్ర , 8 సేన పతకాలను అప్పటి ప్రభుత్వం అందజేసిందని గుర్తు చేశారు. దేశాన్ని కాపాడేందుకు వీరోచిత పోరాటం చేసిన యాదవ అహిర్ జవాన్ల పేరిట దశాబ్దాలుగా అఖిల భారత యాదవ మహాసభ కలెక్టర్ల ద్వారా , పోస్ట్ కార్డుల ఉద్యమం ద్వారా ప్రధానమంత్రికి, రాష్ట్రపతికి , రక్షణ మంత్రికి చేస్తున్న డిమాండ్కు స్పందించి వెంటనే అహిర్ రెజిమెంట్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ వారు చేశారు సంతోష్ యాదవ్. భారత సైన్యం నవంబర్ 18 న ప్రపంచ దేశాలకు తెలిసేల భారత సార్వభౌమత్వాన్ని తెలిపేలా రేజంగ్లా శౌర్య డివాస్ ను ఘనంగా జరుపుకుని దేశ ప్రజలకు భారత యుద్ధ ఇతిహాసాలను తెలుసుకుని దేశ భక్తి పెంపొందించుకునేలా ఏర్పాటు చేయాల్సిందిగా సంతోష్ యాదవ్ డిమాండ్ చేశారు.

# మంజీర నీటి పైపు లైన్ లీకేజీ

**- వృధాగా పోతున్న మంజీరా నీరు**
**- పట్టించుకోని అధికారులు**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో పలు కాలనీలలో మంజీరా నీరు లేక స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతుంటే మరో వైపు మంజీరా పైపు లైన్ లీకేజీ కారణంగా

నీరు గత రెండు రోజుల నుండి వృధాగా పోతున్నాయి.హనుమాన్ మందిరం నుండి జెనెక్స్ పరిశ్రమ కు వెళ్ళే రహదారి పక్కన లీకేజీ అవుతుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజీ ని అరికట్టి ప్రజలకు మంచి నీటి ని అందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం సబ్ స్టేషన్ 3 పరిధిలో నేడు ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏడిఈ సోమవారం తెలిపారు.33 కెవి ఎన్రిచ్ ఏరియా, ఓల్డ్ విలేజ్ లో మ-రమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.పారిశ్రామికవేత్తలు, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మాజీ సర్పంచ్ కు కాటా దంపతుల పరామర్శ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సోలక్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డిని పటాన్చెరువు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు పరామర్శించారు.సోమవారం సోలక్పల్లి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లిన కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనారోగ్యం కారణంగా భుజం శస్త్ర చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్నట్లు శ్రీకాంత్ రెడ్డి వారికి తెలిపారు. త్వరగా కోలుకోవాలని కాటా దంపతులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యా వాలంటీర్ కు మాజీ సర్పంచ్ సహకారం



జిన్నారం మేజర్ న్యూస్: జిన్నారం మండలం మాదారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటరీగా విధులు నిర్వహిస్తున్న వడ్ల మహేశ్వరికి గ్రామ మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్ అండగా నిలిచారు.ఈ మేరకు సోమవారం ఒక నెల వేతనం 5వేల రూపాయలను గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ ద్వారా అందజేశారు.

# చేర్యాల రురల్ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షునిగా రమేష్



చేర్యాల మండల రూరల్ ఆర్య వైశ్య సంఘ నూతన అధ్యక్షునిగా మండలం లోని కడవేరుగు గ్రామానికి చెందిన తాళ్లపల్లి రమేష్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు స్థానిక వాసవి గార్డెన్ లో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తడక లింగమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వంగపల్లి శ్రీనివాస్,ఉప్పల నాగరాజు, మంచాల ఆంజనేయులు, రవీందర్, కందుకూరి సిద్ధి లింగం, నారాయణ, వీర మల్లయ్య, జిల్లా వెంకటేశం, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 42 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో పాటుగా డి ఆర్ ఓ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎట్టి పరిస్థితుల్లో మా భూములను వదులుకునే ప్రసక్తే లేదు

**- ముఖ్యమంత్రి తమ్ముళ్లు దౌర్జన్యం చేసి మా భూములు లక్కుంటున్నారు:-జైలులో బాధిత రైతులు**

**లగిచెర్ల ఘటనలో జైలులో వున్న బాధితులను పరామర్శించిన బీజేపీ ఎంపీ లు ఈటెల రాజేందర్ మరియు డికె అరుణ**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...ఎట్టి పరిస్థితుల్లో మా భూములను వదులుకునే ప్రసక్తే లేదు. ముఖ్యమంత్రి తమ్ముళ్లు దౌర్జన్యం చేసి మా భూములు లక్కుంటున్నారు అని జైలులో బాధిత రైతులు ఎంపీలతో మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, లగిచెర్లా గ్రామం నా పార్లమెంట్ పరిధిలో వున్నప్పటికీ లగిచేర్లా సందర్శించేందుకు నన్ను ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు. అక్కడికి ఎంపీగా నేను వెళ్లేందుకు పూర్తి అధికారం వున్నప్పటికీ అక్కడి పరిస్థితులు నిజానిజాలు బయట ప్రపంచానికి తెలియకుండా ఆపేందుకు ముఖ్యమంత్రి ఎందుకంత తాపత్రయపడుతున్నారు అని అన్నారు. ఘటన జరిగిన రోజు రాత్రి ముఖ్యమంత్రి తమ్ముడు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు రైతులను భయభ్రాంతులకు గురిచేసి వారి నుండి భూములు గుంజుకున్న విషయం వాస్తవం కదా అని ప్రశ్నించారు..ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి వుంటే మరి తన ఉనికికే ప్రమాదం వుందని భావించిన ముఖ్యమంత్రి 144 సెక్షన్ పెట్టి అక్కడి విషయాలు బయటకు తెలియకుండా ఎక్కడికక్కడ అందరినీ అడ్డుకుంటున్నారు. రైతులను విచక్షణ రహితంగా కొట్టి ఇవాళ్ళ జైల్ లో ఉంచడం చూస్తుంటే ముఖ్యమంత్రి ఒక నియంత లాగా కనపడుతున్నారు అన్నారు. గర్భిణీ మహిళా భర్తను కూడా తీసుకువచ్చి అందరిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ రైతులు తమ భూములను వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిపై కక్షసాధింపు చర్యలకు దిగడం సమంజసం కాదు రైతులను జైలు లో పెట్టి వారిని విచక్షణ రహితంగా కొట్టడం చూస్తుంటే అక్కడ జరిగిన విషయాలు ఎంత గోప్యంగా వుంచాలనుకుంటున్నారో అర్థం ఔతుంది. లాగిచెర్లా లో జరిగిన వాస్తవాలను ప్రభుత్వం ఎందుకు భయట పెట్టలేకపోతుంది అని అన్నారు. రైతుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని వారి కుటుంబాలను కూడా కలుస్తామని అన్నారు. లగిచర్ల గ్రామానికి వెళ్తున్నా నాయకులను ఎందుకు అరెస్టు చేస్తున్నారని అన్నారు. అక్కడికి వెళ్తున్నా డీకే అరుణ ను 13వ తేదిన ఎందుకు అరెస్టు చేశారని ముఖ్యమంత్రి తమ్ముడిని ఎందుకు అక్కడికి అనుమతించారని అన్నారు. అలా అనుమతించడంలో ఆంతర్యం ఏంటని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరిఅంజిరెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి , రాజేశ్వర్ రావ్ దేశ్పండే జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు,వెంకట నరసింహ రెడ్డి సుభాష్ రెడ్డి , కొండాపురం జగన్ ,ద్వారక రావి మినా గౌడ్ , మందుల నాగరాజ్ , రాజు గౌడ్ , దోమల విజయ్ కుమార్ , మండల అధ్యక్షులు సదానంద్ చారి పాపయ్య జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ సీఎం సభను జయప్రదం చేయండి



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల నేడు వరంగల్ లో జరిగే సీఎం సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మురవి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి లు తెలిపారు. జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం చేర్యాల మండల,టౌన్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దొరల పాలన విముక్తి అయి ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించడంలో ప్రజలకు అనుగుణంగా ఏర్పడిన ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మహిళలకు 110 కోట్ల డ్వాక్రావడ్డీలేని రుణం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 వంట గ్యాస్, 2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 50,000 ఉద్యోగాలు ఇచ్చి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. నేటి వరంగల్ సీఎం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, %జుఖఎం% చైర్మన్ మెరుగు కృష్ణ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, ఆది శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్, ముస్త్యాల యాదగిరి, కర్క సంతోష్ రెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అందె నాని, ఏఎంసీ డైరెక్టర్ సింగపాక కుమార్, వజ్రోజు శంకరాచారి, ఎండి.జహురుద్దీన్, వెలుగల శ్రీనివాస్, మిట్టపల్లి నర్సిరెడ్డి, రాజయ్య, రాజేష్, కనకయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబ సమగ్ర సమాచారాన్ని సేకరించాలి

*జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల వివరాలు సమగ్ర సర్వేలో నమోదు చేసిన మున్సిపల్ కమిషనర్, ఎన్యుమరేటర్లు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్*

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...సోమవారం, మెదక్ పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకోవడం జరిగింది సమగ్ర కుటుంబ సర్వే సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజల సహకారంతో సమగ్ర కుటుంబ సర్వే ప్రశాంతంగా కొనసాగుతుందని నిన్నటి వరకు 62.93% సమగ్ర కుటుంబ సర్వే నమోదయిందని 1,37, 673 కుటుంబాలకు.సమగ్ర సమాచారాన్ని సేకరించామని ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా ప్రతి కుటుంబం సమాచారాన్ని సేకరించిన సమాచార ఫార్మ్ లను గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ని మరేటర్లు పాల్గొన్నారు.



# ప్రత్యేక చొరవతో బోరుబావి వేయించిన

## కాంగ్రెస్ నాయకులు



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం కొల్చారం లోని కాళికాదేవి ఆలయ ప్రాంగణంలో బోరుబావి వేయించిన కాంగ్రెస్ నాయకులు కొల్చారం మండల జనరల్ నిధులతో ప్రత్యేక శ్రద్ధ వహించి బోరు బావి వేయించడం జరిగింది వడ్ల కమ్మరి బస్తీలో చాలా రోజులుగా నీటి సమస్య లు ఎదుర్కొంటున్నారు ఎండాకాలం వచ్చిందంటే తీవ్ర నీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఇది గమనించిన కొల్చారం కాంగ్రెస్ నాయకులు కొల్చారం మండల జనరల్ ఫండ్ నుంచి ప్రత్యేక శ్రద్ధ వహించి బోరు బావి వేయించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ మండల జనరల్ సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి. నాయకులు బాలరాజు. ఆశన్న గారి శ్రీశైలం. నర్సింలు. కొల్చారం కారోబార్ ప్రభాకర్. విశ్వ బ్రాహ్మణ అధ్యక్షులు శ్రీనివాస్ (కేడి) పాండురంగ చారి. వడ్ల రాజు వీరస్వామి. కమ్మరి దశరథం. హరీష్. శేఖర్ అయ్య. విశ్వేశ్వర చారి. తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం పీహెచ్ సిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

**- ఆరోగ్య కేంద్రానికి మంచి పేరుతేవాలి - రోగుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి**



కొల్చారం మేజర్ న్యూస్ మెదక్ జిల్లా కొల్చారం మండలం రోగుల పట్ల సద్భావనతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సూచించారు. సోమవారం నాడు కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. శ్రీరామ్ మరియు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ డాక్టర్ నవీన్ కుమార్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న గదులన్నింటినీ తనిఖీ చేశారు. అదేవిధంగా స్టాఫ్ అందరికీ సూచనలు సలహాలు ఇచ్చారు. ఇక్కడ రోగులకు ఇచ్చే సర్వీసు చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధంగానే రోజు మీ వీధిలో నిర్వహించుకోవాలని మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ , ఆయుష్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి హర్ష , మదన్మోహన్ ఎంపీహెచ్ ఈఓ , యేసుమని పిహెచ్ ఎన్ , మార్తా సూపర్వైజర్ , ఫార్మసిస్ట్ సరిత, ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



# జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కు ఘనంగా సన్మానం



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన శారదను సోమవారం రోజున కళాశాల ఆవరణలో నైపుణ్య ఆర్గనైజేషన్ యువజన విభాగం అధ్యక్షుడు పసులకాడి రమేశ్ ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు .గత 15 సంవత్సరాల క్రితం ఇదే కళాశాలలో (వృక్ష శాస్త్రం ) బోధించి తిరిగి కళాశాలకు ప్రిన్సిపాల్ గా రావడం హర్షణీయమని అన్నారు. అనంతరం నూతన ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన సన్మాన గ్రహీత మాట్లాడుతూ పని చేసి బదిలీ పై వెళ్లి తిరిగి పనిచేసిన కళాశాలకు ప్రిన్సిపాల్ గా రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. శక్తి వంచన లేకుండా కృషి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ గొట్టం బైరయ్య, గొల్ల విజయ్ కుమార్ తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ త్రీ పరీక్షలు

## పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్ అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రెండు రోజుల నుండి గ్రూప్-త్రీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని పోలీస్ కమిషనర్ అనురాధ సోమవారం రోజున అభినందించారు.



# బోనస్ తో పాటు ధాన్యం చెల్లింపులు షురూ

**- హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు - ఎన్నడూ లేని విధంగా అతి త్వరగా ధాన్యం కొనుగోలు డబ్బులు - జిల్లాలో అత్యంత వేగంగా కొనుగోలు ప్రక్రియ - రైస్ మిల్స్, ధాన్యం దిగుమతి,సమగ్ర కుటుంబ సర్వే , - దాన్యంకొనుగోలు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి**

**: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....కౌడిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్స్, సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లాలో సన్న వడ్లకు రైతులకు బోనస్ చెల్లింపు మొదలుకాబడినదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం మెదక్ జిల్లాలో కౌడిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు రైస్ మిల్స్ సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 490 కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటివరకు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు, జిల్లాలో సన్న వడ్లకు1,280 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలుగాను శంకరంపేట ఆర్ మండలం గవ్వల పల్లి గ్రామం, శివంపేట మండలం, తిమ్మాపూర్ గ్రామం, తూప్రాన్ పరిధిలో గుండ్రెడ్డి పల్లి గ్రామాలకు సన్న వడ్లకు 6, లక్షల 40 వేల రూపాయలు బోనస్ రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు.ఎన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకి అతి తక్కువ కాలం లోనే చెల్లింపులు జరగడం తో రైతులు ఆనంద పడుతున్నారు.మిల్లర్స్ ధాన్యం కొనుగోలు ద్వారా రవాణా చేసిన ధాన్యానికి దిగుమతి చేసుకొని త్వరిత గతిన చర్యలు చేపట్టాలన్నారు. రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన మద్దతు ధరతో కొనుగోలు చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.అహర్నిశలు కాయకష్టం చేసి ఏ రోజు వచ్చిన ధాన్యం అదే రోజు కొనుగోలు జరిగేలా.. అదే విధంగా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓఎంపిఎస్ లో అప్పటికప్పుడు నమోదు అయ్యేలా తగు ఆదేశాలు ఇచ్చామన్నారు. జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి.. రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా పర్యవేక్షణ




చేస్తున్నారన్నారు.జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా నిన్నటి వరకు 1, లక్ష 37, వేల 673 కుటుంబాలకు సర్వే నిర్వహించామని,62.93% శాతంగా నమోదు అయిందన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కౌడిపల్లి తాసిల్దార్, సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, సమగ్ర కుటుంబ సర్వే ఎనిమరేటర్లు, మిల్లర్స్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని దళిత మహిళలకు రక్షణ లేదా?

సిద్దిపేట:మేజర్ న్యూస్: జిల్లాలోని దళిత మహిళలకు రక్షణ కల్పించి మహిళలకు అండగా నేనున్నా అని భరోసా కల్పించాల్సిన అవసరం జిల్లా యంత్రాంగానికి,రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు.సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి జిల్లాలో దళిత మహిళల రక్షణ కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు కల్పన.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక టి హెచ్ ఆర్ నగర్ కు చెందిన దళిత మహిళ కమ్మరి స్వప్న,మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన ప్రియాంక,వర్గల్ మండలం మాదారంకు చెందిన మైసని రేణుకలు వివిధ వ్యక్తుల చేత లైంగిక దాడులకు గురయ్యారని ఇందులో వర్గల్,మర్కుక్ మండలాలకు చెందిన ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా మరణించారని వీరి మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించి దళిత మహిళలకు రక్షణ కల్పించాల్సిన అవసరం జిల్లా యంత్రాంగానికి ఉందని గుర్తు చేశారు కల్పన.జిల్లాలో దళిత మహిళలపై అత్యాచారాలను అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు.దళిత మహిళలపై అత్యాచారాలకు పాల్పడే నిందితులను అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం



వహిస్తుండంతో నిందితులు మరింత రెచ్చిపోయి బాధితులను,సాక్షులను రాజీ చేసుకోవాలని బెదిరిస్తున్నారని దళిత మహిళల మాన,ప్రాణాలను రక్షించాలని డిమాండ్ చేశారు.బాధితులకు చట్ట ప్రకారం న్యాయం చేయాలని,నష్ట పరిహారం అందించటంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలన్నారు.ఈ కార్యక్రమంలో బాధితురాలు స్వప్న,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలలో విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి తగ్గిపోయింది

**తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి ఆవేదన**

చేగుంట :మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలలలో విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి తగ్గిపోయిందని తూప్రాన్ రెవెన్యూ డివిజన్ అధికారి జయ చంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన చేగుంట లోని ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన 14 సంవత్సరాల లోపు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి బాలబాలికల వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1990-95 సంవత్సరం వరకు పాఠశాలలలో క్రీడల పట్ల విద్యార్థులకు ఉన్న ఆసక్తి, ఈ కాలంలో చాలావరకు తగ్గిపోయిందని అన్నారు. ఆ గత కాలంలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో కబడ్డీ, కోకో, వాలీబాల్ ,బాల్ బ్యాట్మెంటన్ క్రీడలతో పాటు రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్ వంటి క్రీడలు జరిగేవని ఆయన గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ క్రీడలు ప్రస్తుత కాలంలో పాఠశాలలలో చాలా వరకు తగ్గిపోయాయని తెలిపారు. ఈనాడు కాలంలో వచ్చిన అనేక మార్పుల వల్ల, ఇతర కారణాల వల్ల విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి సన్నగిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ కాలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతోపాటు విద్యార్థులు క్రీడలకు సమప్రాధాన్యత ఇచ్చేవారని తెలిపారు. నేడు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ విద్యార్థులు క్రీడల పట్ల అనాసక్తి



కనబరుస్తున్నట్లు తెలుస్తోందన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్ర జెండాను ఎగురవేయాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడల వల్ల ఆరోగ్యంతో పాటు కండపుష్టి కలిగి, ఏకాగ్రత గల వ్యక్తులుగా నిలుస్తారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు తన డివిజన్ పరిధిలో జరగడం సంతోషంగా ఉందని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండడమే వారు క్రీడలకు ఇచ్చే గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, ఎంఈఓ నీరజ, క్రీడల నిర్వహణకు ఆర్థిక సహాయం, బహుమతులను అందజేసిన జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి, పీఈటీల జిల్లా సంఘం అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర మాజి యోగ, రగ్బి క్రీడా కోచ్ కర్ణం గణేష్ రవికుమార్, జిల్లా ఎస్జీఎఫ్ అధికారులు, వివిధ పాఠశాలల పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్న సమాధాన పాల్గొన్న కార్పొరేటర్



పటాన్ చెరు మేజర్ న్యూస్...కార్తీకమాస సందర్భంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో గల శివాలయంలో సీతారామపురం కాలనీవాసి మెట్టు కుమార్ ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.




ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొనడం జరిగింది.టెలికం చందు కుమార్తె జన్మదిన సందర్భంగా డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో గల అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు,అల్పాహారం కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా టెలికం చందు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కి అయ్యప్ప స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్రా బిక్షపతి , సంజీవ రెడ్డి , కాజు స్వామి , సత్యనారాయణ , రవీంద్ర చారి తదితరులు పాల్గొనడం జరిగింది.

## 13వ వార్డు సిసి రోడ్లను పరిశీలిస్తున్న

**మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్**




తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని 13వ వార్డులో నూతనంగా సిసి రోడ్డు పనులను పరిశీలిస్తూ వాడకట్టు సంబంధించిన సమస్యలను చెప్పగానే స్పందించి పరిష్కరిస్తున్నారు



గత ప్రభుత్వంలో 13వ వార్డులో సూర్య నగర్ కాలనీ గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తామంటే, అప్పటి పాలకులు ఈ వాడకట్టును అడ్డుకోవడంతోని అభివృద్ధి పనులు చేయలేకపోయాం కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతోనే అభివృద్ధి పనులు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వాడకట్టు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సిద్దిపేట డైనోసార్ పార్క్ కు జర్మనీ వాసులు ఫిదా



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని కొమటి చెరువు, డైనోసార్ పార్క్ తమను ఎంతగానో ఆకట్టుకుందని హర్షం వ్యక్తం చేశారు జర్మనీ దేశస్థులు.సిద్దిపేట పట్టణంలోని స్థానిక కొమటి చెరువు ఆవరణలో పర్యాటక రంగాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన డైనోసార్ పార్కును సోమవారం జర్మనీ దేశస్థులు సందర్శించారు. కోమటి చెరువు అందాలు డైనోసార్ పార్కు తమను ఎంతగానో ఆకట్టుకుందని హర్షం వ్యక్తం చేశారు.భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను అధ్యయనం చేయడంలో భాగంగా వారు భారతదేశ పర్యటనలో ఉన్నారని సిద్దిపేటలోని పలు ప్రాంతాలను సందర్శించామని తెలిపారు.

# వడ్డీ వ్యాపారుల ఒత్తిడితో వ్యాపారి ఆత్మహత్య

## - జోగిపేటలో మితిమీరిన వడ్డీ వ్యాపారుల ఆగడాలు -వ్యాపారి కుటుంబంలో తీవ్ర విషాదం



అందోలు మేజర్ న్యూస్ : జోగిపేట పట్టణంలో వడ్డీ వ్యాపారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. పట్టణానికి చెందిన నర్సింలు అనే చిరు వ్యాపారి వడ్డీకి తీసుకున్న డబ్బులు సకాలంలో చెల్లించకపోవడంతో గత కొన్ని రోజులుగా వడ్డీ వ్యాపారులు ఫోన్లు చేసి బెదిరించడతో ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన జోగిపేటలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో చిన్న కిరాణ దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న నర్సింలు (60) అనే వ్యాపారి తన వ్యాపార పనుల నిమిత్తం స్థానికంగా డెయిలీ ఫైనాన్స్ ఇచ్చే వడ్డీ వ్యాపారుల వద్ద లక్షల్లో తీసుకున్నారు. ఈ మద్య కాలంలో పట్టణంలో వ్యాపారాలు ఒక్కసారిగా తగ్గిపోవడంతో సకాలంలో తీసుకున్న వడ్డీ డబ్బులు



చెల్లించలేకపోవడంతో వడ్డీ వ్యాపారులు ఇంటికి వచ్చి బెదిరించడంతో పాటు దుకాణం వద్దకు వచ్చి కూడా తీవ్ర స్థాయిలో బెదిరించడంతో మనస్థాపానికి గురైన నర్సింలు అందోలు మండలం అన్నాసాగర్ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన నర్సింలు రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులంతా గాలించారు. సోమవారం అన్నాసాగర్ వైపు గాలిస్తుండగా చెరువు వద్ద చెప్పులు కనిపించడంతో తన తండ్రి చెప్పులేనని భావించిన మృతుడి కుమార్తెలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెరువులో తేలిన నర్సింలు మృతదేహాన్ని పోలీసులు బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ -2 మొగులయ్య తెలిపారు.

వడ్డీ వ్యాపారుల వేదింపులే ప్రాణం తీసాయా? తీసుకున్న అప్పును సకాలంలో చెల్లించనందుకు స్థానిక వడ్డీ వ్యాపారులు మృతుడు నర్సింలును ఫోన్లు చేస్తూ, ప్రత్యక్షంగా దుకాణం వద్దకు వచ్చి వేదించడం వల్లనే మాతండ్రి ఆత్మహత్యకు పాల్పడినట్లుగా మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వారం రోజులుగా వడ్డీ వ్యాపారులు ఒత్తిడి చేస్తుండడంతో నర్సింలు ఒత్తిడికి గురయ్యారు. పట్టణంలో వడ్డీ వ్యాపారస్తులు లక్షకు పది వేల రూపాయల చొప్పున నెలకు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. వడ్డీలు చెల్లించని వారి ఇండ్లల్లో నుంచి టీవీలు, విలువైన వస్తువులను కూడా లాక్కెళ్లిన సంఘటనలు కూడా ఉన్నాయి. తమకున్న ఇళ్లను బలవంతంగా విక్రయించినట్లుగా కూడా బాం%వ% పేపర్లపై వ్రాయించుకొని వేదిస్తున్నారు. జోగిపేటలో వడ్డీ వ్యాపారుల ఒత్తిడిలకు గ్రామాన్ని వదిలి పారిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. పోలీసుశాఖ అధికారులు చట్ట విరుద్దంగా వడ్డీలు వసూలు చేస్తున్న వడ్డీ వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కాలువ నిర్మాణానికి రైతులు సహకరించాలి : రెవిన్యూ డివిజనల్ అధికారి రామ్మూర్తి



కోహెడ మేజర్ న్యూస్ :గౌరవెల్లి ప్రాజెక్టు కింద కాలువ నిర్మాణ పనులకు భూములు కోల్పోతున్న రైతులు ప్రభుత్వానికి సహకరించాలని హుస్నాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మూర్తి కోరారు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ క్రింద భూమి కోల్పోతున్న (ముంపునకు) గురవుతున్న రైతులతో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేసి మాట్లాడారు కాలువ నిర్మాణానికి 14 కిలోమీటర్ల పొడవుతో 48 ఎకరాల 16 గుంటల భూమి అవసరం ఉందని ఈ భూమి సర్వే అధికారులు నేటి నుండే సర్వే చేపడతారని తెలిపారు ఇందులో బావులు, బోరు బావులు చెట్లు, తదితర వాటికీ ప్రత్యేక పరిహారం అందిస్తామన్నారు ప్రాజెక్టు ముంపు బాధితులకు ఎలాగైతే పరిహారం అందిందో అదే విధంగా కాల్వ ద్వారా భూమి కోల్పోయిన రైతులకు ఇప్పటి మార్కెట్ రేటు విలువకు మూడింతలు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు అలాగే రైతుల నుండి సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు మరో రెండు లేదా మూడుసార్లు గ్రామ సభ్యులు ఏర్పాటు చేస్తామన్నారు రైతులకు ఎలాంటి సందేహాలు సమస్యలు ఉన్న ఆఫీసులో కానీ నేరుగా కానీ కలవవచ్చు అన్నారు ఈ సందర్భంగా ఈఈ రమేష్ మాట్లాడుతూ కాలువ నిర్మాణం తో కోహెడ మండలానికి 12,490 ఎకరాలకు నీరందుతుందని అందులో కోహెడ గ్రామానికి 3300 ఎకరాలు నీరందుతుందన్నారు కాగా రైతులందరూ కాలువ నిర్మాణానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ తహసిల్దార్ కే సురేఖ, డిఈ రేష్మ, ఇంచార్జ్ ఎంపీఓ శోభ, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్సై అభిలాష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేందర్ పంచాయతీ కార్యదర్శి తిరుపతి, నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, నాయకులు భీమ్ రెడ్డి తిరుపతిరెడ్డి బందెల బాలకిషన్ వేల్పుల వెంకటస్వామి,జగన్ రెడ్డి, భీమ్ రెడ్డి మల్లారెడ్డి రైతులు, తదితరులు పాల్గొన్నారు

# బాలబాలికల ఎస్‌జిఎఫ్ విజేతలుగా

## ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలు



చేగుంట: మేజర్ న్యూస్: మెదక్ జిల్లా చేగుంటలో గత మూడు రోజులుగా జరిగిన 14 సంవత్సరాల లోపు బాలబాలికల రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ క్రీడా పోటీలలో బాలుర విభాగంలో ఖమ్మం జిల్లా, బాలికల విభాగంలో నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. ఈనెల 16వ తేదీ శనివారం రోజున జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ప్రారంభించిన ఈ క్రీడలు సోమవారం విజేతలుగా నిలిచిన జిల్లాల కు తూప్రాన్ రెవెన్యూ డివిజన్ అధికారి జయచంద్ర రెడ్డి బహుమతి ప్రధానోత్సవంతో ముగిశాయి. తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డి, వరంగల్, మెదక్ జిల్లాల క్రీడాకారుల మధ్య వాలీబాల్ పోటీలు జరిగాయి. చివరగా ఫైనల్ లో బాలుర విభాగంలో ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల క్రీడాకారుల మధ్య పోటీ జరగగా, ఖమ్మం జిల్లా క్రీడాకారులు విజేతలుగా నలువగా, బాలికల విభాగంలో మెదక్, నిజామాబాద్ జిల్లాల క్రీడాకారిణిల మధ్య పోటీ జరగగా నిజామాబాద్ జిల్లా విజేతగా నిలిచింది. బాలుర విభాగంలో మూడవ స్థానంలో వరంగల్ జిల్లా నిల్వగా, బాలికల విభాగంలో మూడో స్థానంలో అదిలాబాద్ జిల్లా నిలిచింది. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో



గెలుపొందిన ఆయా జిల్లాల క్రీడాకారులకు తూప్రాన్ రెవెన్యూ డివిజన్ అధికారి జయచంద్ర రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, ఎం.ఈ.ఓ నీరజ, ఈ క్రీడా నిర్వహణకు ఆర్థిక సహకారాన్ని అందించిన అయిత పరంజ్యోతి లు బహుమతులను అందజేశారు. మూడు రోజులపాటు జరిగిన ఈ పోటీలలో పాల్గొన్న బాలుర, బాలికల విభాగాల నుండి జాతీయస్థాయిలో పాల్గొనే రాష్ట్ర క్రీడాకారులను ఎంపిక చేస్తామని, ఎంపికైన క్రీడాకారులు ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో జరిగే జాతీయ క్రీడా పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## బీటీ రోడ్డు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ కు వినతి



సిద్దిపేట:మేజర్ న్యూస్: బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం అందజేశారు.సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామం నుండి రామంచ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మూడు కోట్ల రూపాయలు మంజూరైనప్పటికీ రోడ్డు విస్తరణ పనులు మాత్రం నామ మాత్రంగా కొనసాగుతున్నాయని అన్నారు. మొరం పోసి రోడ్డుకు ఇరువైపులా గుంతలు తీసి వదిలేశారని మండిపడ్డారు.రాత్రిపూట పొలాల దగ్గరకు వెళ్లే రైతులు,ఈ దారిలో ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరిస్తారని చెప్పారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లేశం ముదిరాజ్,సిద్దిపేట అసెంబ్లీ ఇంచార్జీ పంగ బాబు,అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సంపత్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## శంకరయ్య మృతదేహానికి నివాళులర్పించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే సోమవారం నిజాంపేట మండలం రాంపూర్ గ్రామానికి చేరుకొని శంకరయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శంకరయ్య చనిపోవడం పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ కార్యక్రమంలో పాల్గొని పార్టీకి చురుకైన కార్యకర్తగా ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు.వీరి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు. సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సంపత్, మాజీ సర్పంచ్ విజయ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు.యాదగిరి మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు గౌస్,నాయకులు దుబ్బరాజ గౌడ్ అంజా గౌడ్, ఎల్లం దుర్గయ్య, మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా

సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన పద్నాలుగు మందికి ఇరవై రెండు వేల ఐదు వందల రూపాయలు జరిమానా విధించినట్టు తెలిపారు సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్.ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ పూర్తి వివరాలు వెల్లడించారు.గత కొద్ది రోజులుగా సిద్దిపేట పట్టణంలోని పలు కూడళ్లలో నర్సాపూర్ చౌరస్తా,ఎంపీడీవో ఆఫీస్,రాజీవ్ రహదారిపై తన బృందంతో వాహనాలు తనిఖీ చేయగా పద్నాలుగు మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని గుర్తించామని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించారని వచ్చిన రిపోర్టు ఆధారంగా సోమవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి కాంతారావు ముందు హాజరుపరచామని వివరించారు.విచారణ చేసి పద్నాలుగు మందికి ఇరవై రెండు వేల ఐదు వందల రూపాయలు జరిమానా విధించినట్టు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడవద్దని,రోడ్డు నిబంధనలు,ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

# కార్తీక మాసం - విశిష్టత



భగవంతునికి ఎక్కువ ప్రీతిపాత్రమైన మాసం కార్తీక మాసం. ప్రతి ఏటా దీపావళి వెళ్ళిన మరుసటి రోజు నుంచి అతి పవిత్రమైన కార్తీక మాసం ప్రారంభమవుతుంది. ఈ మాసంలో భక్తులంతా నిత్యం శివ నామాన్ని స్మరిస్తూ ఉంటారు. పురాణ కాలంనుంచీ ఈ మాసం ఓ ప్రత్యేకతను సంతరించుకుంది. హరిహరాదులకు ప్రీతిపాత్రమైన ఈ మాసంలో భక్తకోటి యావత్తూ కఠిన నిష్ఠతో చేపట్టే నోములకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ మాసంలో పాడ్యమి, చవితి, పౌర్ణమి, చతుర్దశి, ఏకాదశి, ద్వాదశి తిధుల్లో శివ పార్వతుల అనుగ్రహం కోసం మహిళలు పూజలు చేస్తుంటారు. పట్టణాల్లోనే కాకుండా గ్రామాల్లో సైతం మహిళలు ఈ మాసంలో విశేష పూజలు జరుపుకుంటారు.

**ఉత్థాన ఏకాదశి:**

ఈ మాసంలో వచ్చే కార్తీకశుద్ధ ఏకాదశి ఎంతో వైశిష్ట్యం వుంది. ఈ రోజు శ్రీ మహాలక్ష్మికి వివాహం జరిగిన రోజుగా భావిస్తారు. దీన్నే కొన్ని ప్రాంతాల్లో ఉత్థాన ఏకాదశిగా పిలుస్తుంటారు. ఉత్థాన ఏకాదశినాడే దేవదానవులు పాలసముద్రాన్ని చిలికినట్టు పురాణాలు పేర్కొన్నాయి. ఈరోజు ఉపవాసం వుండి మరుసటిరోజు ద్వాదశి పారయణం చేస్తే ఎంతో మంచిది మంచిది. ఈ కార్తీకమాసంలో ద్వాదశ జ్యోతిర్లింగాలుగా వున్న శివుడు అత్యంత వైబోవోపేతంగా పూజలందుకుంటారు ప్రధానంగా భక్తులు కార్తీకమాసంలో శివాలయానికి వెళ్ళి పార్వతీసమేత పరమేశ్వరునికి భస్మలేపనం, బిల్వపత్రాలు, అవిసే పూలతో పూలతో పూజలు చేస్తే కైలాస ప్రాప్తి కలుగుతుందని నమ్మిక.

**కేదారేశ్వర వ్రతం:**

చంద్రుడు కృత్తిక నక్షత్రంతో కలిసి వున్నరోజు కార్తీక పౌర్ణమి వస్తుంది. ఈ పర్వదినాన నోము నోచుకునే ఇంట కేదారేశ్వరునికి మర్రి చెట్టు ఊడలను తోరణాలుగా, మర్రిపండ్లను బూరెలుగా, మర్రి ఆకులును విస్తర్లుగా పెట్టి పూజలు చేయడం పురాతనకాలం నుంచి సంప్రదాయంగా వస్తోంది. మహిళలు, పురుషులనే భేదం లేకుండా ఈ రోజు ఇంటిల్లి పాది కఠోర ఉపవాసాలుండి శివుడిని ధ్యానిస్తారు. నోములు నోచు కుంటారు. ఈ నోము నోచుకున్నవారికి సిరిసంపదలకు, అన్నవస్త్రాలకు లోటుండదని భక్తులకు అపారమైన నమ్మకం. పవిత్ర మనస్సులతో పరిశుభ్రమైన నీరు, ఆవుపాలు, చెరుకు, కొబ్బరికాయలు, తమలపాకులు, పువ్వులతో పూజలు చేసి కర్పూర నీరాజనం చేస్తారు. అనంతరం నక్షత్రదర్శనం చేసుకుని స్వామికి నివేదించిన వాటినే ప్రసాదంగా తీసుకుంటారు.

**కోరికలను తీర్చే దీపపు కాంతులు:**

పౌర్ణమిరోజు వేకువజామున గ్రామాల్లో చెరువులు లేదా నదుల్లో మహిళలు అరటిదొప్పలతో దీపాలను పెట్టి నీటిలోకి వదులుతుంటారు. ఈ సమయంలో కోరుకున్న కోర్కెలు నెరవేరతాయనే సంకల్పంతో వివాహం కాని యువతులు భక్తిశ్రద్ధలతో కార్తీకదీపాలను నదుల్లో వదులుతారు. కోరికలను తీర్చే దీపపు కాంతులు పూర్వం శౌనకాది మహర్షులతో కలిసి ఆశ్రమం నిర్మించుకుని నైమి శారణ్యంలో నివసిస్తున్న అదిగురువు సూత మహర్షి కార్తీకవ్రత మహత్యం, దానిని ఆచరించే విధానం గురించి ఋషులకు బోధించాడు. ఇలాంటి వ్రతమే కావాలని పార్వతీదేవి కుడా ఈశ్వరుని ప్రార్థించినట్టు పురాణాలు చెబుతున్నాయి. బ్రహ్మదేవుడు నారదనికి, మహావిష్ణువు లక్ష్మిదేవికి ఈ వ్రతవిధానం చెప్పారు. దీని గురించి స్కందపురాణంలో కూడా వివరించడం విశేషం. కార్తీక పౌర్ణమిరోజు రాత్రి 12 గంటలకు పాలలో చంద్రుడిని చూసి ఆ పాలను తాగితే ఎంతో ఆరోగ్యమని పండితులు చెబుతుంటారు. ఈ రోజు బ్రాహ్మీ సమయంలోనే తులసిని పూజిస్తారు. పౌర్ణమిరోజు ఆవు నెయ్యితో తడిపిన దారపువత్తుల దీపాలు వెలిగించి తులసికోట చుట్టూ పదకొండు ప్రదక్షిణలు చేసి పరమాన్నం నైవేద్యంగా పెట్టి 365 వత్తులతో హారతి ఇవాలి. నక్షత్రాలు కనుమరుగు కాకముందే ఈ పూజ చేస్తే చాలా మంచిది.

**కార్తీక సోమవారాలు – నదీస్నానాలు:**

కార్తీకమాసం వచ్చిన వెంటనే నదీస్నానం అత్యంత ప్రధాన మైనదని భక్తులు నమ్ముతుంటారు. లోకరక్షకుడైన సూర్యభగవానుడు కార్తీకమాసంలో వేకువవేళల్లో తులారాశిలో సంచరిస్తున్నప్పుడు నదీ స్నానం చాలా మంచిదని ఋషులు పేర్కొన్నారు. మనఃకారకుడైన చంద్రుని ప్రభావం దేహంపైన, మనస్సుపైనా వుంటుంది. మానసిక దేహారోగ్యానికి కార్తీక మాసంలో కొంత ఇబ్బంది ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రతి సోమవారం లయకారకుడైన శివుడుని ధ్యానించాలనే ఉద్దేశంతో పూర్వం నుంచి ఈ అనవాయితీ కొనసాగుతోంది. ముఖ్యంగా కార్తీకమాసంలో శివభక్తితో శీతల స్నానమాచరించడం ఆరోగ్యనికి మంచిదని చెబుతారు. దీంతోపాటు ఈ నెలరోజులు భక్తులు సాత్వికాహారం పరి మితంగా తీసుకోవడం వల్ల కూడా ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని చెప్పొచ్చు. ఈ మాసంలో ముక్క్యంగా





సోమవారాల్లో లక్షతులసి దళాలు లేదా బిల్వపత్రాలు, మారేడు దళాలతో గాని శివపూజ చేసిన భక్తులకు మహత్తరశక్తి కలుగుతుందని చెబుతారు.

**కార్తీక పౌర్ణమి:**

కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమికి విశిష్టత ఎక్కువ. కార్తీక పౌర్ణమినాడు నమక, చమక, మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం చేస్తే శివుడు ప్రసన్నుడౌతాడని పురాణాలు చెబుతున్నాయి. కార్తీకపౌర్ణమి రోజు తులసికోటలో తులసి మొక్కతోపాటు ఉసిరికొమ్మ(కాయలతో) పెట్టి తులసి చెట్టుపక్కన రాధాకృష్ణుని విగ్రహాన్ని వుంచి పూజిస్తే యువతులు కోరుతున్న వ్యక్తి భర్తగా వస్తాడని ప్రతీతి. ఈ కార్తీకపౌర్ణమి రోజున ఉసిరికదానం చేయడం వల్ల దారిద్యం తొలగిపోతుంది. ఈ రోజు లలితాదేవిని సహస్రనామాలతో పూజిస్తే ఆ దేవి మనకు సకల ఐశ్వర్యాలు కలిగిస్తుంది. ఈ కార్తీకపౌర్ణమి రోజున దీపారాధన చేయడంవల్ల శివుని అనుగ్రహం కలుగుతుందని, ఆరిపోయిన దీపాన్ని వెలిగించినా పుణ్యం కలుగుతుందని పూర్వీకులు చెబుతుంటారు.

## విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి ఎంఈఓ బి.సత్తయ్య



కుకునూర్ పల్లి,మేజర్ న్యూస్: గుణాత్మక విద్యను అందించి ఉత్తములుగా తీర్చిదిద్దాలని మండల ఎంఈఓ బచ్చల సత్తయ్య అన్నారు మండల పరిధిలోని సోమవారం రోజున ముద్దాపూర్ రామచంద్రపూర్ పాఠశాలలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించి పలు సూచనలు చేయాలన్నారు. అన్ని అంశాలు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## మద్దూర్ రామాలయంలో ప్రత్యేక పూజ



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని రామాలయంలో అర్చకులు పానుగంటి తిరుపతయ్య ఆధ్వర్యంలో కార్తీక సోమవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్తీక సోమవారం సందర్భంగా ఆలయంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు.

## దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు

### ప్రతి ఒక్కరూ భక్తి భావం ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....అల్లాదుర్గం మండలంలో లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం దర్శించుకున్న మంత్రివర్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన అర్చకులు లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి.



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహదేవాలయాలు ప్రశాంతతకి నిలయాలని, ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతన భక్తి భావం అలవర్చుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారుమెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండలంలో లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దర్శించుకున్నారు అర్చకులు పూర్ణకుంభంతో మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు. మంత్రివర్యులు లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం ప్రజలలో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, సీఐ రేణుక, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో అవినీతి అక్రమాలు

### -ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్ల సస్పెన్షన్ - మూడు లక్షల 92 వేల,516 రూపాయలకు రికవరీ చేయాలి :అడిషనల్ డిఆర్డిఓ రంగాచారి

పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండలంలో 2023– 24 ఆర్థిక సంవత్సరానికి గాను జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజా దర్బార్ నిర్వహించగా అక్రమాలు వెలుగు చూశాయి.. ఉపాధి హామీ పథకంలో పెద్ద శంకరంపేట మండలంలో అవినీతికి పాల్పడిన ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెన్షన్ చేసినట్లు అడిషనల్ డి ఆర్ డి ఓ రంగాచారి తెలిపారు.. పేట మండలంలో 2023 =24 ఆర్థిక సంవత్సరానికి గాను ఐదు కోట్ల 48 లక్షల 71 వేల రూపాయల పనులు చేపట్టడం జరిగిందన్నారు.. ఇందులో 20067 పనులు ఉన్నాయన్నారు.. బద్దారం చీలపల్లి గొట్టిముక్కుల గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో భారీ అవినీతి జరగడంతో ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రవీణ్ శివయ్య వెంకటేశం లను సస్పెన్షన్ చేసినట్లు ఆయన వివరించారు.. పేట మండలం మొత్తంలో మూడు లక్షల 90 వేల 516 రూపాయలను రికవరీ చేసునట్లు ఆయన వివరించారు.. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్ లకు 63600 ఫైన్ విధించినట్లు ఈ ఫైన్ తక్షణమే చెల్లించాలని ఆయన పేర్కొన్నారు.. ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో ని పనులు జరిగిన అవినీతి అక్రమాలను సామాజిక తనిఖీ బృందం ప్రజా దర్బారులో వెల్లడించారు.. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని



ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో డివిఓ శ్రీహరి.. హెచ్ ఆర్ రాజేందర్ రెడ్డి.. పి సి జ్యోతి.. ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా.. ఏపీవో నవాజుద్దీన్.. మండల పరిధిలోని టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిసిసి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం లో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ, సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు తూర్పు జయప్రకాశ్ రెడ్డి ల తో పాటు జిల్లా చెందిన శాసనసభ్యులు , పార్టీ సీనియర్ కార్యకర్తలు, నియోజకవర్గ ఇన్చార్జిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ:పిసిసి అధ్యక్షుడిగా మొదటి సారి సంగారెడ్డి కి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ ను స్వాగతం. తెలుపుతున్నామని మంత్రి అన్నారు.రాష్ట్రంలో గతంలో నిరంకుశ పాలన కొనసాగింది అని.తెలంగాణా పోరాటాన్ని గౌరవించి మంచి నిర్ణయం తీసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను వరుసగా అమలుచేస్తుంది. పేదలకు భూములను పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీది.ప్రతి కుటుంబానికి గృహాన్ని ఇచ్చే పనిలో కాంగ్రెసు ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను జనంలోకి తీసుకు వెళ్ళాలి ,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలి.దేశంలో కుల గణన జరగాలన్నది రాహూల్ గాంధీ కల.ఇప్పుడు తెలంగాణ లో కుల గణన జరుగుతోంది విజయవంతంగారేవంతరెడ్డి సామాజిక న్యాయం కోసమే కులగణన జరుపుతున్నారు.యాభై నాలుగువేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత.ప్రతి పేదవానికి గృహాన్ని అందిస్తాం.ప్రభుత్వం చేసే కార్యక్రమాలను జనంలోకి తీసుకు వెళ్ళాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది అని మంత్రి అన్నారు.

# ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు వినియోగించాలి

**మరుగుదొడ్లు లేని వారు నూతనంగా నిర్మించాలి.**

**మరుగుదొడ్ల వినియోగం-మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక-చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు )**




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...మరుగుదొడ్లు వినియోగించడం మహిళల ఆత్మ ప్రతీక అని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం-2024 సందర్భంగా మరుగుదొడ్డి-మన ఆత్మ గౌరవం అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మన మరుగుదొడ్డి -మన ఆత్మగౌరవం అనే కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈనెల 19 నుండి వచ్చే నెల 10 వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా మార్చడానికి అనేక చైతన్య నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో పాఠశాలల్లో ఇతర విద్యా సంస్థల్లో మహిళా స్వయం సహాయక సంఘాలతో అవగాహన సదస్సులు నిర్వహించి మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.గ్రామాలలో మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి వారికి నూతన మరుగుదొడ్ల నిర్మాణం కోసం మంజూరు చేసి వారు మరుగుదొడ్లు నేర్పించుకునేలా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ గ్రామంలో చేసుకోవాలన్నారు. కళాజాత బృందాలతో గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ఓడిఎఫ్ పై అవగాహన కల్పించాలన్నారు. చిన్న చిన్న మరమత్తుల కారణంగా మరుగుదొడ్లు వినియోగంలో లేకుంటే వాటికి మరమ్మతులు చేపట్టి వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలు పట్టణాలలో ప్రజా శౌచాలయాలు అవసరమైన చోట నూతనంగా నిర్మించాలన్నారు. ఆయా గ్రామాలు పట్టణాలలోని ప్రజా షోచాలయాలు,సామూహిక మరుగుదొడ్లను సుందరీకరించాలని అలా సుందరీకరించిన వాటికి జిల్లా మరియు మండల స్థాయిలో బహుమతులు అందజేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జ్యోతి , జెడ్పి సీఈవో ,జానకిరెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం మనదే

**- కార్యకర్తలు పార్టీ శాశ్వతం - మీరు మమ్మల్ని గెలిపించారు... మేము మిమ్మల్ని గెలిపిస్తాం - 6 గ్యారంటీల అమలు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం చేస్తున్నాం - జనవరిలో నామినేటెడ్ పోస్టులన్నీ భర్తీ చేస్తాం - పది సంవత్సరాల్లో . బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి తొమ్మిది నెలలో చేసి చూపించాం - ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే..! : టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

సంగారెడ్డి/ కొండాపూర్ మేజర్ న్యూస్: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలను నాయకులను గుర్తించి వారికి అవకాశం కల్పించి గెలిపించే బాధ్యత మా భుజాలపై ఉందని టి పి సి సి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ అన్నారు. సోమవారం గణేష్ గడ్డ నుండి మల్కాపూర్ వరకు భారీ బైక్ ర్యాలీతో టిపిసిసి అధ్యక్షులు ఆరోగ్య శాఖ మంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ఎమ్మెల్యేలు నియోజకవర్గం ఇన్చార్జిలను పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీతో సమావేశానికి తీసుకువచ్చారు టి జి ఐ ఐసి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వారికి అవకాశాలు కల్పిస్తామని త్వరలో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు 9 న నెలల్లో మన ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను 6 గ్యారంటీలు అమలును ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బాధ్యత కార్యకర్తల దే అన్నారు మంత్రి దామోదర్ మాట్లాడుతూ మమ్మల్ని మీరు గెలిపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించే భాద్యత మాపై ఉందన్నారు. టిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కై రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఏకా కాలంలో రూ. 2లక్షల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి మాత్రమే ఉందని, టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమని తెలిపారు. టిఆర్ఎస్, బీజేపీ ల గ్లోబల్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీఎం







రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను తూచ తప్పకుండ అమలు చేయడం జరుగుతుందన్నారు. కులాల వారిగా అన్ని సామాజిక వర్గాలకు ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జహీరాబాద్ ఇంచార్జ్ చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు నీలం మధు, ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, మాజీ ఎంపిపి మనోజ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, సిడిసి చైర్మన్ రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు ఆంజనేయులు, నియోజకవర్గ నాయకులు తోపాజి అనంతకిషన్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు మృతి



పాపన్నపేట మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.ఏఎస్సై సంగన్న కథనం ప్రకారం....మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బైండ్ల జశ్వంత్ (19) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఆదివారం రాత్రి సమయంలో ఇదే గ్రామానికి చెందిన స్నేహితుడు ఉమామహేశ్వర్ తో కలసి ద్విచక్ర వాహనంపై పాపన్నపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా యూసుఫ్ పేట గ్రామ శివారులో వాహనం అదుపుతప్పి కింద పడ్డారు.దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.అటుగా వెళ్లిన స్థానికులు గమనించి 108లో చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఆస్పత్రికి చేరగానే అర్ధరాత్రి సమయంలో జశ్వంత్ మృతి చెందాడు.ఉమామహేశ్వర్ ను మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించారు.మృతుడి తండ్రి దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



సంగారెడ్డి మేజర్ న్యూస్..జిల్లా గ్రంథాలయములో విద్యార్థులకు వ్యాస రచన పోటీ జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం యందు ఈ కార్యక్రమంను గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జి.అంజయ్య , గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వసుంధర సమక్షంలో వారోత్సవాలలో భాగంగా ఐదవ రోజు“ పాఠశాల స్థాయి విద్యార్థులకు “యువతపై సామాజిక మాధ్యమం యొక్క ప్రభావం” అనే అంశంపై వ్యాస రచనము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు వారి వేంట ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి లైబ్రేరియన్ యస్.వంశీ కృష్ణ, సహాయ గ్రంథపాలకులు ఆర్.శ్రీనివాస్, సిబ్బంది వరలక్ష్మి, సావిత్రి, మంజుల పాల్గోన్నారు.

# వరికోత మిషిన్ బ్లేడును ట్రాలీకి తగిలించి ప్రయాణించాలి

**ఎస్సై శివానందం**

**వరి కోత మిషన్ దారులపై కఠినమైన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేస్తాం**



తూప్రాన్ మేజర్ న్యూస్ : ఖరీఫ్ సీజన్ వరి కొయ్యడానికి హార్వెస్టర్ ని ఉపయోగించడం జరుగుతుంది. హార్వెస్టర్ వాహనదారులు వరి కటింగ్ బ్లేడు ని వెనక ట్రాలీకి తగిలించుకోకుండా ఇంజన్ కి ఫిట్ చేసి రోడ్డుమీద అత్యంత ప్రమాదకరంగా మరియు నిర్లక్ష్యంగా వాహనాలని నడిపించడం జరుగుతుంది. ఇలా నడిపించడం ద్వారా ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఎస్ఐ శివానందం అన్నారు. సోమవారం ఒక హార్వెస్టర్ ని పట్టుకుని దానిమీద యంవీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగిందని కావున హార్వెస్టర్ వాహనదారులకు వరి కటింగ్ బ్లేడును మిషన్ ని వెనక ట్రాలీకి తగిలించుకొని ప్రయాణం చేయాలని ఎస్ఐ శివానందం తెలిపారు.